


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం | 30 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


# మాతృ మరణాలను తగ్గించాలి

### వైద్యాధికారులకు ఆదేశం

### కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు అవసరమైన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన మాతృ మరణాల సమీక్షా సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని గుండుమల్, దామరగిద్ద, కోటకొండ, ధన్వాడ, నారాయణపేట అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సంభవించిన 8 మాతృ మరణాల గురించి ఆయా కేంద్రాల వైద్యాధికారులు క్లుప్తంగా వివరించారు. ఆయా మరణాలపై కలెక్టర్ వివరణ కోరారు. మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వైద్య అధికారులతో చర్చించారు. ఇక ముందు మాతృ మరణాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీల ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇకపై ప్రతీ మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని, కలెక్టర్ సూచించారు. అయితే ప్రసూతి మరణ నివేదిక అనేది ప్రసూతి మరణ సమీక్ష (ఎండిఆర్ ) నుండి వచ్చే గోప్య పత్రం, ఇది మరణం చుట్టూ ఉన్న పరిస్థితులను విశ్లేషిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ తెలిపారు. ఇది మరణానికి గల కారణాలను, భవిష్యత్తులో ప్రసూతి మరణాలను నివారించడానికి నేర్చుకున్న పాఠాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందరం సమిష్టిగా, సమన్వయంతో పని చేసి జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల ..మిగతా 2లో





# అకాల వర్షం అపార నష్టం

### రైతుకు కన్నీరు మిగిల్చిన తుఫాన్



**పత్తి, వరి, మిరప పంటలకు తీవ్ర నష్టం**

**రైతులను ఆదుకోవాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి**

**ఎకరాకు 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి**

**చింతలపాలెం, అక్షిత ప్రతినిధి :** అకాల వర్షం.. రైతుకు అపార నష్టాన్ని మూటగట్టింది. ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ..మిగతా 2లో



### ఆయిల్ పామ్ సాగుకు

# ముందుకు రావాలి

### కలెక్టర్ పి.ప్రావీణ్య




**మెదక్, అక్షిత బ్యూరో :** ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లాలో “ఆయిల్ పామ్ పంట అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఆయిల్ పామ్ పంట ఆర్థికంగా లాభదాయకం. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు రైతులు ముందుకు రావాలి. ప్రభుత్వం ..మిగతా 2లో





# కేంద్రాల్లోనే మద్దతు ధర

### రైతుల సంక్షేమమే ధ్యేయం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం చిట్యాల మార్కెట్ యార్డ్ లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ వెంటనే వరి ధాన్యం సంచిని ..మిగతా 2లో

### లోతట్టు ప్రాంతాల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దేవరకొండ డివిజన్లో భారీ వర్షాలు ఎక్కువగా ఉండడం, డివిజన్ మొత్తంలో 12 సెంటీమీటర్ల వర్షం కురవడం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా బుధవారం ఆమె దేవరకొండ డివిజన్లో ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## మాతృ మరణాలను తగ్గించాలి




**మొదటి పేజీ తరువాయి...**

సమన్వయకర్త డాక్టర్ కే.మల్లికార్జున్, ఐ.ఎం.ఏ.జిల్లా చైర్మన్ డా.మల్లికార్జున్, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, పీవో ఎం హెచ్ ఎన్ డాక్టర్ సుధేష్ణ,డీ జీ వో హెచ్ ఓ డీ డాక్టర్ అమిత కుమారి,అనస్థటిస్ట్ డాక్టర్ తేజస్వి్ని,జిఎం పీ హెచ్ ఈ వో గోవిందరాజు,108 కో-ఆర్డినేటర్ రాఘవేందర్, సూపర్ వైజర్ నర్మద,నర్సింగ్ అధికారిని,ఆయా పీ హెచ్ సీ ల వైద్యులు,ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి




**మొదటి పేజీ తరువాయి...**

అందిస్తున్న సబ్సిడీ, ప్రోత్సాహక పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయి అని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రతి మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన భూభాగాలను గుర్తించాలి. రైతులకు తగిన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.పిఎసిఎస్ సెక్రటరీలు గ్రామస్థాయిలో రైతులను చైతన్యపరచడం లో కీలకపాత్ర పోషించాలి అని సూచించారు.ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులు, పిఎసిఎస్ సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మొదటి పేజీ తరువాయి...**

పర్యటించారు. కొండమల్లేపల్లి మండలం గిరిజానగర్ తండా వద్ద పై నుండి వర్షపు నీరు ఉదృతంగా ప్రవహిస్తూ ప్రధాన రహదారిపై నిలిచిపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని గమనించి తక్షణమే వర్షపు నీటిని మళ్లించి ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కాజ్ వేలు, రహదారులు, బ్రిడ్జిలపై ప్రయాణించవద్దని సూచించారు. అలాగే వర్షం వల్ల తడిసి పడిపోయేందుకు అవకాశం ఉన్న ఇళ్లలో ఉండవద్దని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# అకాల వర్షం అపార నష్టం





**మొదటి పేజీ తరువాయి...**

పండించిన పంట నీటి పాలైంది. చేతికందిన పంట చేజారింది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేజారిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మెంథాన్ తుపాన్ కడగండ్లను మిగిల్చింది. మిర్యాలగూడ ఆయకట్టు పరిధిలోని రైతుల కంట కన్నీరే మిగిలింది. రేపో మాపో పొలాలు చేతికందనుండగా వర్షాలతో రైతులకు నష్టం వాటిల్లింది. సూర్యాపేట జిల్లా ఉమ్మడి మండలాలైనటువంటి చింతలపాలెం, మేళ్లచెరువు మండల కేంద్రాల్లో సాగర్ ఎడమ కాలువ ఆయాకట్టు చివరి భూములు నీరు సరిగ్గా అందకపోవటంతో ఇక్కడి ప్రాంత రైతులు ఎక్కువగా మెట్ట ప్రాంతం అయినటువంటి పత్తి, మిరప అత్యధికంగా సాగు చేయడం జరుగుతుంది. మరి కొన్ని చోట్ల బోర్ల కింద వరి నాట్లు వేయడం జరిగింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలు తుఫాన్ దాటికి పత్తి ఏరివేసే సమయం ఆసన్నమైనప్పటికీ వర్షాలు కురవడంతో రైతులు వెనుకబడటం జరిగింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలంలోని పత్తి రంగు మారటం, గింజలు మొలకలు రావటం జరుగుతుందని ఒకవేళ వర్షం తగ్గినాక ఏరించిన పత్తికొనే పరిస్థితి ఉండదని కూలి ఖర్చుల అధికంగాఅవుతాయని ,గిట్టుబాటు కాదని కనీసం పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వాణిజ్య పంటలైనటువంటి మిరప సాగు చేసే రైతులు పరిస్థితి ఇంకా గోరంగా ఉందని గతంలో గిట్టుబాటు ధర లేకపోవడం,కూలీల రేట్లు అధికంగా ఉండటంతో ఈ సంవత్సరం రైతులు తక్కువ సాగు చేయడం జరిగింది. చేసిన కొంతమంది రైతులకు కూడా లక్షల్లో పెట్టుబడి పెట్టడం జరిగిందని చెట్లు కాపు కాసే సమయంలో అకాల వర్షానికి నేలకు వరగడం వల్ల కాపు కాసే పరిస్థితి లేదని, వరి పొలం వేసిన రైతులకు కూడా తుఫాన్ తాకిడి తగలడంతో మరో 15 రోజుల్లో వరి పంట కోతకు వస్తుంది అనే సమయంలో పంట మొత్తం నేలపై పడటం జరిగిందని మడులలో నీరు నిల్వ ఉండటంతో తాలు ఏర్పడే శాతం ఉందని, గింజ పోసుకున్న అవి మొలకలు వస్తాయని రైతులు కన్నీటితో బాధను తెలియజేస్తూ మండల రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్లకు, ప్రభుత్వానికి చేరవేయాలని , ఒకవేళ ప్రభుత్వాలు ఆదుకోలేక పోతే ఆత్మహత్యలు శరణ్యం అవుతుందని రైతుల బాధను అర్థం చేసుకొని నియోజకవర్గ ఎమ్మెల్యే ఇరిగేషన్ , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రైతుల పక్షాన చొరవ తీసుకొని రైతులకు వెంటనే పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలను అందించాలని రైతులు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు.

# కేంద్రాల్లోనే మద్దతు ధర



**మొదటి పేజీ తరువాయి...**

తూకం చేసి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే అక్కడే ఉన్న వరి ధాన్యం ఆరబెట్టే యంత్రాన్ని పరిశీలించి దానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్ ని షాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అదనకు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవ నిర్వహణ గురించి

# ఆర్డీవోను కలిసిన యాదవ సంఘం

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:** యాదవులందరూ దీపావళి పండుగ తర్వాత జరుపుకునే ఏకైక పండుగ సదర్ పండగ. ఈ సదర్ పండుగను రాష్ట్ర ముఖ్యమంత్రి మన నారాయణపేట జిల్లా వాసి ఎనుముల రేవంత్ రెడ్డి గత సంవత్సరం సదర్ పండుగను ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు.దీపావళి పండుగ జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా నారాయణపేట జిల్లాలో సదర్ పండుగ విషయమై అధికారికంగా ఎటువంటి ప్రకటన లేకపోవడంతో యాదవ సంఘం పట్టణ శాఖ తరపున ఆర్డి ఓకి



వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు జి. చిన్నయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి కేశవులు యాదవ్, పట్టణ కార్యదర్శులు మారెప్ప యాదవ్,ఎన్ అంజయ్య యాదవ్,శాసమోళ్ల బాలప్ప యాదవ్,రమేష్ యాదవ్,జగదీష్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్,జి. బాలరాజ్ యాదవ్ జిల్లా యాదవ యువత ఉపాధ్యక్షులు,జి.అశోక్ యాదవ్ యాదవ సంఘం మీడియా ఇన్చార్జ్,గంటన్నోళ్ల వెంకటేష్ యాదవ్ పట్టణ కోశాధికారి,ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలను తగ్గించాలి

వైద్యాధికారులకు ఆదేశం కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట, అక్షిత ప్రతినిధి: నారాయణ పేట జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు అవసరమైన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన మాతృ మరణాల సమీక్షా సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని గుండు మల్, దామరగిద్ద, కోటకొండ, ధన్వాడ, నారాయణపేట అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సంభవించిన 8 మాతృ మరణాల గురించి ఆయా కేంద్రాల వైద్యాధికారులు క్లుప్తంగా వివరించారు. ఆయా మరణాలపై కలెక్టర్ వివరణ కోరారు.మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పై వైద్య అధికారులతో చర్చించారు.ఇక ముందు మాతృ మరణాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీల ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు,ఏ ఎన్ ఎం లు,వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇకపై ప్రతీ మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని, కలెక్టర్ సూచించారు.అయితే ప్రసూతి మరణ నివేదిక అనేది ప్రసూతి మరణ సమీక్ష (ఎండి ఆర్) నుండి వచ్చే గోప్య పత్రం,ఇది మరణం చుట్టూ ఉన్న పరిస్థితులను విశ్లేషిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ తెలిపారు.ఇది మరణానికి గల కారణాలను, భవిష్యత్తులో ప్రసూతి మరణాలను నివారించడానికి నేర్చుకున్న పాఠాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందరం సమిష్టిగా, సమన్వయంతో పని చేసి జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు కృషి చేద్దామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ కే.మల్లి కార్జున్, ఐ.ఎం.ఏ.జిల్లా చైర్మన్ డా.మల్లికార్జున్, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, పీవో ఎం హెచ్ ఎన్ డాక్టర్ సుధేష్ణ,డీ జీ వో హెచ్ ఓ డీ డాక్టర్ అమిత కుమారి,అసిస్టెంట్ డాక్టర్ తేజస్విని,జిఎం పీ హెచ్ ఈ వో గోవిందరాజు,108 కో-ఆర్డినేటర్ రాఘవేందర్, సూపర్ వైజర్ నర్మద,నర్సింగ్ అధికారిని,ఆయా పీ హెచ్ సీ ల వైద్యులు,ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతాన మల్లికార్జున స్వామి వారికి స్వర్ణ కిరీట దారణ



కొండపాక అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగలో బుధవారం కంచి కామకోటి పీఠం వారి శ్రీ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రానికి చేరుకున్న కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి ఈ కార్యక్రమంలో వేదమంత్రాలతో స్వాగతం పలికిన వేద పండితులు, జిల్లా కలెక్టర్ కే. హైమావతి, భక్తులు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి స్వర్ణ కిరీట ధారణ చేసిన కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మణికొండ లాంకో హిల్స్ లో అయ్యప్ప స్వాములకు సన్నిధానం నిర్మాణం.



రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి: అయ్యప్ప మాలధారణ ధరించిన అయ్యప్ప స్వాముల సౌకర్యర్థం మణకొండ మున్సిపా లిటీలోని లాంకో హిల్స్ హనుమాన్ టెంపుల్ దేవాలయం వద్ద. అయ్యప్ప స్వాములకు నూతన సన్నిధానం నిర్మించడం జరిగింది. దీనిని ఆదిత్య బిల్డర్స్ కోటారెడ్డి అయ్యప్ప స్వాము లకు సన్నిధానం. నూతన భవనాన్ని నిర్మించి అయ్యప్ప స్వాములకు ఇవ్వడం జరిగింది. మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... స్వాములకు ఈ భవనాన్ని నిర్మించి ఇచ్చినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేడుకోవడం జరిగింది.అయ్యప్ప స్వామి భక్తులు సన్నిధనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, బి రవి కాంత్ రెడ్డి, వి అరవింద్, ఎస్ వెంకట్రావు, కే సురేందర్ రెడ్డి, ఎం రాఘవరెడ్డి, బి రామిరెడ్డి, కె ప్రభాకర్ రెడ్డి, కృష్ణ, కే మధుసూదన్ రెడ్డి, భరత్, శ్రీశైలం, ఎం శ్రీనివాస్ రెడ్డి, కే మహేందర్ రెడ్డి, ధరణి మహేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడ్చల్ మార్కెట్ కమిటీ 4వ సాధారణ సమావేశం

మార్కెట్ కమిటీ లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

చైర్మన్ నర్సింహులు యాదవ్



మేడ్చల్, అక్షిత ప్రతినిధి: వ్యవసాయ మార్కెట్ కమిటీ సమస్యలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ తెలిపారు. మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 4వ సాధారణ సమావేశం చైర్మన్ నర్సింహులు యాదవ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ నర్సింహులు యాదవ్ అనుమతితో పలు సమస్యలపై డైరెక్టర్లు చర్చించారు. కుషాయిగూడ హోల్ సెల్ కాంటా మార్కెట్ కు ల్యాండ్ కేటాయించాలని డైరెక్టర్లు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ 4వ సాధారణ సమావేశం లో వరి ధాన్యం కొనుగోలుపై చర్చించడం జరిగిందన్నారు. కొన్ని మార్కెట్ లకు గవర్నమెంట్ ల్యాండ్ కేటాయింపుపై త్వరలో వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి పలు అంశాలపై వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ కి సంబంధించిన కొన్ని కీలక అంశాలు చర్చకు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసిన టీజీ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి : ప్రజా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేసిన టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , నల్గొండ డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , టీజీ క్యాబ్ ఎండీ వై.కె. రావు పాల్గొన్నారు.

# ఆరు దళిత కుటుంబాల బహిష్కరణ

దళితులపై గ్రామ అభివృద్ధి కమిటీ అమానుష నిర్ణయం



నిజామాబాద్, అక్షిత ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం, కోమన్‌పల్లిలో గ్రామ అభివృద్ధి కమిటీ తమ ఆధిపత్య పోకడలకు ఎదురు చెప్పారనే కారణంగా, ఏకంగా ఆరు దళిత కుటుంబాలను గ్రామం నుండి బహిష్కరించింది. ఆరు దళిత కుటుంబాలు 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి తమది కాదంటూ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు లాక్కోవడానికి ప్రయత్నించారు.భూమి దళితులకే చెందాలంటే, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ నెల 25వ తేదీ లోపు 1,50,000 కట్టాలని డిమాండ్ చేసింది. గడువు దాటితే 50,000 ఫైన్‌తో కలిపి మొత్తం 2,00,000 కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. దళిత కుటుంబాలు ఈ భారీ, అన్యాయమైన జరిమానా కట్టడానికి నిరాకరించడంతో, ఆగ్రహించిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వారిని గ్రామం నుండి బహిష్కరించారు.

"దళితులమనే చిన్న చూపుతో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కావాలనే,తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, భూములను కోల్పోతున్నామని" బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులు గత్యంతరం లేక జిల్లా కలెక్టర్, జిల్లా సిపికు ఫిర్యాదు చేశారు. అధికారులు జోక్యం చేసుకుని, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని దళిత కుటుంబాలు వేడుకుంటున్నాయి.ఈ అమానుష ఘటనపై జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం

**నిరుపేద ఆడబిడ్డలకు విఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**

**నంది వనపర్తి మాజీ సర్పంచ్ డా :రాజునాయక్**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన అవనీల ధనమ్మ, ముత్యాలు దంపతుల రెండవ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ డా: రాజునాయక్ 20,000 /- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలకు వి ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. గ్రామంలోని నిరుపేదలకు ఏ ఆపద వచ్చిన సహాయం చేయడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పగిల్ల శ్రీనివాస్, కొండాపురం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విజిలెన్స్ శాఖ అద్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.రంగా రెడ్డి జిల్లా స్థాయిలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహించినట్లు ఆధికారులు పేర్కొన్నారు.సమాజంలో అవినీతిని ఎలా నిర్మూలించాలి, అవినీతిరహిత భారత దేశాన్ని ఎలా తయారు చేయ్యాలి అని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ పోటీలు నిర్వయించారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రంగా రెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు పాల్గొని ప్రథమ,ద్వితీయ, తృతీయ, బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ శంకర్ రాథోడ్, స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు భూక్య శ్రీను నాయక్ ,విజిలెన్స్ అధికారులు శిఖ గోయల్ ఐపీఎస్ డీజీ,శ్రీనివాస్ రెడ్డి, ఆర్ వి ఈఓ,,ఎస్.వెంకన్న ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్,వెంకట్ రెడ్డి,రామకృష్ణ ఏమ్మార్వో,అరుణ ఎంపీడీఓ,ఏ.దేవిక ఎంపీడీఓ లు,పీడీ గాగ్య నాయక్, ఈ పోటీలకు న్యాయ నిర్ణ నేతలుగా ఉపాధ్యాయులు రూపా దేవి,మొగులయ్య,సుధాకర్, వ్యవహారిచారు.కార్యక్రమ%శీ%లో సుదర్శన్,వెంకటయ్య నర్సింహా చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులు పెట్టాలి

**వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి**

**చెరువులు, వాగుల పరిశీలన**

**జిల్లా ఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** గత రాత్రి నుండి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యములో, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి స్వయంగా పెద్ద చెరువు పరిసర ప్రాంతాలు, రామయబోలి ట్యాంకుబండు, ఎర్రకుంట చెరువు మరియు ఆలీ మార్ట్, రాయ చూరు రహదారి ప్రాంతాలను సందర్శించి మున్సి పల్, ఇరిగేషన్ అధికారులు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తదితర అధికారులతో కలిసి నీటి మట్టం, ప్రవాహ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులకు ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి ప్రవాహాల దగ్గరికి వెళ్లకూడదు, చేపల వేటకు లేదా సెల్ఫీలు



దిగేందుకు ప్రయత్నించకూడదు. చిన్నపిల్లలను, వృద్ధులను నీటి ప్రాంతాల వద్దకు వెళ్లనీయకూడదు. వర్షపు నీరు ఎక్కువగా చేరిన రోడ్లు, లోతైన మడుగులు, డ్రైన్లను దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు.

అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులను సైతం తమ పరిధిలోని చెరువులు, వాగుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసర మైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్స్‌తో సమన్వయం కలిగి ఉండ మని సూచించారు. మున్సిపల్ అధికారులకు నీటి పారుదల సక్రమంగా జరిగేలా డ్రైనేజీలు, కట్టెలు పరిశీలించమని ఆదేశించారు. వర్షం తీవ్రత పెరగిన సందర్భంలో తక్షణ చర్యలు తీసుకునే ందుకు కంట్రోల్ రూమ్ ద్వారా సమాచారాన్ని అందించాలని తెలిపారు.

# జంట జలాశయల గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల.

**లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు.**

**వరద నీటితో ప్రవహిస్తున్న తంగళ్ల పల్లి వాగు కొందుర్గు నుంచి నవాబుపేటకు రాకపోకలు బంద్**



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** బంగాళకాతంలో ఏర్పడిన మొంథ తుపాను ప్రభావం తెలంగాణ రాష్ట్రం పైన చూపించింది అనడంలో సందేహం లేదు.తుపాను ప్రభావం కారణంగా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో గత రెండు రోజుల ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో వాగులు వంకలు, చెరువులు వరద నీటి తో నిండిపోయాయి. వరద ఉధృతి పెరగడంతో గండిపేట ( ఉస్మాన్ సాగర్ ) జలాశయం నుంచి పది గేట్లు, హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు అధికారులు. అదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందరు నుంచి నవాబుపేట వెళ్లే మార్గంలోని తంగళ్ళపల్లి వాగు వరద నీటితో ప్రవహిస్తుండటంతో రాకపోకలను స్తంభించాయి. అదేవిధంగా అయ్యవారిపల్లి వాగు వరద ఉధృతితో ప్రవహిస్తుం డడంతో చించోడ్ నుంచి అయ్యవారిపల్లికి రాకపోకలు నిలిచిపోయి నట్లు సమాచారం. తుమ్మలపల్లి సమీపంలోని లాలాపేట్ వాగు సైతం వర్షపు నీటితో ప్రవహిస్తుంది. మొంథా తుపాన్ ప్రభావంతో ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఇక ఏకదాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు సైతం అవసరమైతే తప్ప బయటకి వెళ్లరాదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ఇప్పటికే సూచించారు. ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లు అధికారులను ఆదేశించారు. పోలీసు, హైడ్రా, జిహెచ్ఎంసి, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో పాటు సంబంధిత విభాగల టీం బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మహిళ ప్రాణాలకు జీవం

**శిథిలాల కింద చిక్కుకున్న మహిళను రక్షించిన ఎస్ఐ**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని హాజికన్‌పేటకు చెందిన చింతామణి ( 45) అనే మహిళ ఇల్లు తీవ్ర వర్షాల కారణంగా రాత్రి సుమారు 11 గంటల సమయంలో కూలిపోయింది. ఈ ఘటనలో చింతామణి శిధిలాల కింద చిక్కుకొని, కేవలం తల మాత్రమే బయటకు కనిపించింది. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక యువకులు వెంటనే నారాయణపేట టౌన్ పోలీసులకు సమాచారం అందించగా,టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో ఎంతో కష్టపడి సుమారు అరగంటపాటు శ్రమించి చింతామణిని సురక్షితంగా బయటకు తీయడం జరిగింది.తదుపరి ఆమెను పోలీసు వాహనంలో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు.ప్రస్తుతం ఆమె ప్రాణాపాయం లేకుండా చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు.

ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వర్షాల సమయంలో పాత మరియు బలహీనమైన ఇళ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి ప్రమాదం గమనించినా వెంటనే నారాయణపేట పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీ ఎస్ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు,సిబ్బందిని తక్షణ స్పందనతో మహిళ ప్రాణాలను కాపాడినందుకు అభినందించారు.ఎస్పీ ప్రజలకు సూచిస్తూ వర్షాకాలం సమయంలో మట్టి మిద్దె ఇండ్లలో లేదా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిం చకూడదని, నిరంతరం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉండరాదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు

# పిల్లలను అమ్మడం కొనడం నేరం

## నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** రెండు కేసులలో పది రోజుల బేబీని 21 రోజుల బాబును అక్రమ దత్తత చేసిన ఏడుగురు వ్యక్తుల అరెస్ట్ రిమాండ్, బేబీలను సురక్షితంగా రెస్క్యూ చేసి, శిశు గృహానికి అప్పగింత, మధ్యవర్తిత్వం చేసిన డాక్టర్ మరియు మరొక వ్యక్తిపై కేసు, రిమాండ్ అరెస్టు చేసిన వారి దగ్గర నుండి 20 వేల రూపాయల నగదు, ఏడు సెల్ ఫోన్లు, అగ్రిమెంట్ డాక్యుమెంట్ స్వాధీనం జిల్లా కార్యాలయంలో, టి డబ్ల్యూ ఓ, డిసిపి ఓ ఐసిడిఎస్ అధికారులతో కలిసి వివరాలు వెల్లడి. నల్లగొండ పట్టణంలో రెండు రోజుల క్రితం 10 రోజుల బేబీని మరియు 21 రోజుల బాబును అక్రమంగా దత్తత చేసుకున్నారన్న విషయంలో, 27 అక్టోబర్ 28 అక్టోబర్, రోజులలో నల్గొండ వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరిగింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఈ అమానవీయ సంఘటనను సీరియస్ గా తీసుకొని, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డిని సంఘటనను పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించగా, వెంటనే నల్లగొండ వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవ రావు, టూ టౌన్ ఎస్సై సైదులు ఆధ్వర్యంలో మూడు బృందా లుగా ఏర్పడి, అక్రమ దత్తత ఇచ్చిన కుటుంబ సభ్యులను గుర్తించి, దత్తత తీసుకున్న కుటుంబ సభ్యులను మరియు మధ్యవర్తిత్వం డాక్టర్ మరియు మరొక వ్యక్తిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి పది రోజుల బేబీని 21 రోజుల బాబును ఇరువురిని రెస్క్యూ చేసి శిశు గృహానికి అప్పగించడం జరిగి ంది. నిందితుల వివరాలు కుర్ర బాబుది సొంత ఊరు ఎల్లాపురం, తిరుమలగిరి సాగర్ మండలం ప్రస్తుత బి.టి.ఎస్ నల్లగొండలో ఉంటున్నానని, తనకు పార్వతితో 11 ఏండ్ల క్రితం వివాహమై, బి టి ఎస్ లో ఉంటూ కూలి పని చేస్తూ, తాగుడుకు బానిసై, వివాహం అయిన దగ్గర నుండి కొడుకు కావాలని భార్యని వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో వారికి మొదట మగ పిల్లగాడు పుట్టి చనిపోగా, తర్వాత ఇద్దరు ఆడపిల్లలు పుట్టినాక మళ్లీ ఒక ఆడపిల్ల పుట్టి రెండు సం.ల క్రితం అనారోగ్యంతో చనిపోయింది. తిరిగి 15 రోజుల క్రితం బాబు పుడతాడు అనుకుని, హాలియాలోని నిర్మల హాస్పిటల్ లో పార్వతిని అడ్మిట్ చేయగా, మళ్ళీ ఆడపిల్ల పుట్టేసరికి ఆడపిల్లను సాకడం భారమ వుతుందని అదే హాస్పిటల్ లో పనిచేస్తున్న ఎ నాలుగు శాంతి ప్రియా అనే డాక్టర్ కి తెలియజేయగా, ఆమె మధ్యవర్తిత్వం వహించి ఆమెకు తెలిసిన ఏలూరుకు చెందిన, ఏ రెండు సాంబమూర్తి ఏ మూడు రజితలకు తెలియజేసి, 25 అక్టోబర్, సాయంత్రం ఏడు గంటల సమయంలో నల్గొండ బస్టాండ్ రైల్వే స్టేషన్ పోవు దారి మధ్యలో రోడ్డు దగ్గరికి వచ్చి ఏ వన్ కుర్ర బాబు, అతని బార్య పార్వతి దగ్గర నుండి పాపను రెండు లక్షల 30 వేల రూపాయలకు దత్తత ఒప్పందం కుదుర్చుకొని, అడ్వాన్సుగా పదివేల రూపాయలను ఇచ్చి, పాప హెల్త్ చెకప్ లీగల్ ప్రాసెస్ పూర్తి చేసి మిగతా డబ్బులను ఇచ్చే విధంగా ఒక ఒప్పందంతో పాపను సాంబమూర్తి దంపతులు తీసుకొని వెళ్ళిపోయారు అని నేరం ఒప్పుకోలు చేసాడు. ఆదేవిదంగా ఎ రెండు ఎ మూడు సాంబమూర్తి, రజితని విచారించగా, సాంబమూర్తి తను ఏలూరులోని వార్డ్ ఏమినిటి సెక్రటరీగా పనిచేస్తూ 16 సంవత్సరాల నుండి తమకు పిల్లలు కలగకపోవడంతో చట్టప్రకారం దత్తత తీసుకోవాలంటే ఎక్కువ ప్రాసెస్ మరియు టైం పడుతుందని తన ఫ్రెండ్స్ ద్వారా పరిచయమైన హాలియా లో నిర్మల హాస్పిటల్ లో



పనిచేస్తున్న శాంతి ప్రియ డాక్టర్ ద్వారా ఎవరైనా పిల్లలను, సాధలేక అమ్మకం చేస్తే వెంటనే తెలియచేయాలని చెప్పగా, శాంతి ప్రియా డాక్టర్ ఈనెల 21వ తారీకున ఫోన్ చేసి కుర్ర బాబు పరిస్థితి గురించి, పుట్టిన పాప గురించి తెలియ జేయగా, తేదీ 25 అక్టోబర్, 2025 రోజున నల్గొండ రైల్వే స్టేషన్ సమీపం వద్దకు భార్యభర్తలు, శాంతి ప్రియా డాక్టర్ వచ్చి కుర్ర బాబుతో రూ. 2,30,000 ఒప్పందం చేసుకొని రూ.10,000 రూపాయలను అడ్వాన్సుగా ఇచ్చి, మిగతా మొత్తాన్ని మెడికల్ చెకప్ లు, లీగల్ ప్రాసెస్ అయ్యాక ఇస్తామని పాపని తీసుకొని వెళ్లడం జరిగిందని తెలియజేశాడు అని నేరం ఒప్పుకోనైనది. పరిశోధ నలో బాగంగా ఎ నాలుగు శాంతి ప్రియను హైదరాబాద్ లో నిన్న రాత్రి పట్టుబడి చేసి విచారించగా, తను ఉక్రెయిన్ లో ఎంబిబిఎస్ చేసి, గత అక్టోబర్ నెలలో హాలియాలోని నిర్మల హాస్పిట ల్ లో డ్యూటి డాక్టర్ గా చేస్తూ తనకు తెలిసిన బందువు సరస్వతి ద్వారా సాంబమూర్తి దంపతు లకు పిల్లలు లేక ఇబ్బంది పడుతున్నారని , ఎవరైనా దత్తత ఇచ్చే వాళ్ళు తెలిస్తే చెప్పమనగా తేదీ 13 అక్టోబర్, కుర్ర బాబుకు తను పని చేస్తున్న హాస్పిటల్ లో ఒక ఆడ పిల్ల పుట్టిందని, అట్టి ఆడ పిల్లను విక్రయించుటకు సిద్ధాముగా ఉన్నాడని కుర్ర బాబు, సాంబమూర్తిలకు ఇద్దరితో ఫోన్ లో మాట్లాడి, 25 అక్టోబర్, డాక్టర్ శాంతి ప్రియ సమక్షంలో నల్గొండ పట్టణం బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ మార్గమద్యలో కుర్ర బాబుకు పుట్టిన బిడ్డను సాంబమూర్తి కి అప్పగించినది.

**కేసు వివరాలు.**

ఇట్టి కేసులో ప్రధాన నిందితుడు ఎ వన్ అయిన ఒర్సు శ్రీను సొంత ఊరు కోనాయిగూడెం గ్రామము, గుర్రంపోడు మండలం అని, తనకు మొదటి భార్య సుజాతతో వివాహం అయి ముగ్గురు పిల్లలు కలరు. ఆతర్వాత మొదటి భార్య ఆమె పిల్లలతో దూరంగా ఉంటూ, ఆరు సంవత్సరాల క్రితం ఒడిస్సా కు మట్టి పని నిమిత్తం వెళ్ళి అక్కడ మమతని రెండో భార్యగా వివాహం చేసుకొనగా తనకు ఒక పాప కలదు. మరల తను గర్భం దాల్చగా గత రెండు నెలల క్రితం ఏ వన్ ఒర్సు శ్రీను, భార్య ఏ రెండు జంకర్ మాలా అలియాస్ మమత ఒడిస్సా నుండి ఎ ఒకటి సొంత గ్రామము అయిన గుర్రంపోడు మండలం కోనాయిగూడెంకు వచ్చారు. అప్పటికే మమత ఎనిమిది నెలల గర్భవతి. వారు ఇద్దరు ఎలాగైనా తమకు పుట్ట బోయే బిడ్డను ఎవరికైనా అమ్మి సొమ్ము చేసుకొని తిరిగి ఒడిస్సా వెళ్ళిపోదాం నిర్ణయించుకున్నారు. తమకు పుట్టబోయిన బిడ్డను ఎవ్వరికీ అమ్మాలని చూస్తుండగా, సుమారు నెల రోజుల క్రితం తన దూరపు బంధువు కనగల్ మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన ఏ ముడు ఒర్సు శ్రీను తన అత్తగారు ఊరు అయిన కోనాయిగూడెం రాగా ఎవరైనా పిల్లలను కొనే వాళ్ళు ఉంటే చెప్పు అనగా




అప్పటికే ఎం ముడు ఓర్సు శ్రీను గ్రామస్తులు అయిన ఎం నాలుగు వేముల నాగరాజు మరియు ఎ ఐదు సువర్ణలు కలసి ఎం ముడు ఓర్సు శ్రీనుతో ఎవ్వరైన పిల్లలను అమ్మేవాళ్లు ఉంటే మాకు చెప్పమనగా ఎ వన్ మరియు ఎ రెండులకు విషయం చెప్పగా వారు సరే ని ఒప్పుకున్నారు. 08 అక్టోబర్, ఏ ఒకటి మరియు ఎ రెండులు నల్లగొ ండ ప్రభుత్వ హాస్పిటల్, నల్లగొండ వచ్చి అడ్మిట్ అయిన అదే రోజు ఎ రెండు జంకర్ మాలా అలియాస్ ఒర్సు మమతా డెలివరీ కాగా ఆమెకు మగ బిడ్డ జన్మించినాడు. ఇట్టి విషయం ఎ వన్ ఓర్సు శ్రీను, ఎం ముడు ఓర్సు శ్రీనుకు తెల్పగా తను ఎ నాలుగు వేముల నాగరాజు మరియు ఎ ఐదు వేముల సువర్ణ లకు తెల్పగా వారు తేదీ 10 అక్టోబర్, ఎ ముడు, ఎ నాలుగ ఎ ఐదు లు వచ్చి చూసుకోనుగా మగ బిడ్డ కదా! ఏ వన్ మరియు ఏ రెండు ఆరు లక్షల రూపాయలు డిమాండ్ చేయగా ఎ ముడు, ఎ నాలుగు ఎ ఐదులు కలిసి 4.5 లక్షలకు ఒప్పందం చేసుకొని డిశ్చార్జ్ రోజున వచ్చి డబ్బులు కట్టి బిడ్డను తీసుకొని వెళ్తాము అని చెప్పి వెళ్లి తిరిగి తేదీ 15 అక్టోబర్, ప్రభుత్వ హాస్పిటల్ నల్గొండ నుండి డిశ్చార్జ్ అయి బయటకు వచ్చి హాస్పిటల్ పరిసర ప్రాంతంలోకు వచ్చి ఏ ఒకటి మరియు ఎ రెండు లకు. రూ.4.5 లక్షల రూపాయలు ఎం ముడు సమక్షములో ఎం నాలుగు మరియు ఎ ఐదులు చెల్లించగా వారు మగ బిడ్డను అప్పగించగా వారు తీసుకొని వెళ్ళి ఆరోజు నుండి ఈరోజు వరకు ఆ మగ బిడ్డను ఎం నాలుగు మరియు ఎ ఐదు లు పెంచుకుంటున్నామని తెలపగా బాబును రిస్క్ చేసి శిశు గృహకు తరలించడం జరిగింది. పై నేరస్తుల ఒప్పుకోలు అనంతరం పైన తెలిపిన వ్యక్తులను కోర్ట్ యందు హాజరు పరిచి జుడీష్యల్ రిమాండ్ నిమిత్తం పంపించారు.

**నల్లగొండ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ సూచన.**

మీ చుట్టుపక్కల ఎక్కడైనా గ్రామాలలో గాని, వార్డులలో గాని, తండాలలో గాని ఆడపిల్లలను ఎవరైనా అమ్మడం, కొనడం, దత్తత తీసుకోవడం, అబార్షన్ చేయడం గానీ చేస్తున్నట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కి గాని, జిల్లా పోలీస్ కార్యాలయంకి ఐసిడిఎస్ అధికారులకు సమా చారం అందజేయాలని మరియు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబ డతాయి అని సూచించారు. ఇట్టి కేసులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఇద్దరు బేబీలను కేవలం 24 గంటల్లోపే డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నేరస్తులను పట్టుబడి చేసి, కేసు పరిశోధనను చేసి ప్రతిభ కనబరిచిన డిడబ్ల్యూఓం కృష్ణవేణి, డిసిపిఓ గణేష్, నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవ రావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు వై.సైదులు, ఎస్ఐలు గోపాలరావు, సైదులు, సిబ్బంది రబ్బాని, షకీల్, కిరణ్, అంజి, ఫారుక్, సత్యనారాయణలను మరియు సిబ్బంది, సూపర్వైజర్ సరస్వతి, ఐసిడిఎస్ సిబ్బందినీ జిల్లా ఎస్పీ చంద్ర పవార్ అభినందించారు.

## మండల స్థాయి క్రీడల్లో రాణించిన శివరాం పల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ మండల స్థాయిలో నిర్వహించిన క్రీడాల్లో శివరాంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల. విద్యార్థినీ విద్యార్థులు,ఐదు బహుమతులు సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్ శివరాంపల్లి పాఠశాలలో జాతీయ క్రీడాకాలని సభకు అభినందించి ఇద్దరు రాష్ట్ర స్థాయి క్రీడాకారులను అభినందించారు. ఈపోటీలో చేతన్, సబన్,జోనల్ స్థాయి రాజేంద్రనగర్ మండల స్థాయిలో ఏడు బహుమతులు సాధించారు, జిల్లాస్థాయిలో రాజేంద్రనగర్ జోన్ కు మూడు బహుమతి సాధించారు.డీఈఓ జెడ్పిహెచ్ఎస్ శివరాంపల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను అభినందిం చారు, ఈ కార్యక్రమంలో డివో సుశీలరావు ఎంఈఓ శంకర్ నాయక్, జిహెచ్ఎం శ్రీనివాస్ నాయక్, సుదర్శన్, జనార్దన్ చారి, వెంకటయ్య, పాల్గొన్నారు.

## మక్కలను దళారులకు అమ్మొద్దు

### కేంద్రాల్లోనే మద్దతు ధర

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ మార్క్ ఫెడ్ అధికారిని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట సాగు చేయడం జరిగిందని, ఇప్పటికే మొక్కజొన్న హార్వెస్టింగ్ ప్రారంభమైనందున రైతులకు ఇబ్బం దులు కాకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర ప్రకటించిందని, మద్దతు ధరకు ఏమాత్రం తగ్గకుండా రైతులు తమ పంటను లాభసాటిగా అమ్ముకోవాలని సూచించారు. జిల్లాలో సహకార సంఘాల ద్వారా చిట్యాల, గోపాల్పేట, చిన్నంబావి లలో ఒక్కోక్కటి చొప్పున (3) మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొక్కజొన్న తేమ 14 శాతానికి మించకుండ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 10958 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయగా దాదాపు 2,73,800 క్వింటాళ్లు దిగుబడి అయి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అత్యధికంగా చిన్నంబావి మండలంలో 7492 ఎకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేయడం జరిగిందన్నారు. పంట అమ్మడంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి కాంటాక్ట్ నెంబర్ 9989804756 కు సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మార్క్ ఫెడ్ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అధికారులు ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి**

**ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలలో పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధ వారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు మున్నేరు ఘాట్ గణేష్ నిమజ్జన ఘాట్ బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్ గ్రీన్ కాకతీయ నగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థా యిలో పరిశీలించారు.మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సహకరించాలని వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన సహా యక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుం డటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలి పారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తం గా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతా ల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల రెవెన్యూ పంచాయతీ మున్సిపల్ పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటి మట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజల ందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్ ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్ మున్సిపల్ పోలీస్ ఇరిగేషన్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

**మూర్తి రాజేందర్ రెడ్డి దంపతులు**



**దుబ్బాక అక్షిత ప్రతినిధి :** దుబ్బాక పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి చేర్వపూర్ వార్డుకు చెందిన మూర్తి రాజేందర్ రెడ్డి దంపతులు 1,25,000 రూపాయలను అయ్యప్ప ఆలయ చైర్మన్ చింత రాజు గుప్తకు అందజేశారు . ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఆలయాల నిర్మాణాలకు సహకారం చేసినప్పుడే మానవ జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. జన్మనిచ్చిన గడ్డపైన శ్రీధర్మశాస్త్ర ఆలయాన్ని నిర్మించడం అందులో తాను పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృత ఫలమన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మూర్తి రాజేందర్ రెడ్డి 2500 స్క్వేర్ ఫీట్ల గ్రానైట్ ను ఆలయానికి అందించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజేందర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వీరి కుటుంబానికి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## వర్షానికి తడిసిన ధాన్యం, పత్తిని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

**జనసేన పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ చెర్కుపల్లి రామలింగయ్య**



**నార్కెట్ పల్లి, అక్షితన్యూస్** రైతులు కష్టపడి పనిచేసి అకాల వర్షాల కారణంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేసుకుంటూ ఒకవైపు వర్షాలు ఒకవైపు పత్తి తడిసి ఎర్రగా మారింది.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే కోసిన వరి ధాన్యం మొలకలు వచ్చాయని. ఇంకా కోత ప్రారంభం చెయ్యని పంట మొంథా తుఫాన్ కారణంగా నీటి పాలు అయ్యిందని అలాగే పత్తి పంట వర్షం దృష్ట్యా పూర్తిగా నానిపోయి తెల్ల బంగారం చెప్పుకునే పత్తి నల్ల మారి మొలకలు ఎత్తుతున్నాయని నాణ్యత తగ్గిన పత్తిని ప్రభుత్వమే సిసిఐ ఏర్పాటుచేసిన కేంద్రాల్లో మద్దతు ధర ఇవ్వాలని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం ప్రతి పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా ఆదుకోవాలని కోరారు.

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలసిన తోకల.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ఆర్టీసీ ఎండిగా బాధ్యతలు నిర్వహించి తిరిగి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సజ్జనార్ ను బుధవారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీ.సి. సజ్జనార్ కలిసి అభినందనలు తెలుపుతూ దీపావళి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం పూలబొకే అందజేశారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరం ఐతే తప్ప ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి...**

**పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని , వర్షాల వల్ల ఎటువంటి సమస్యలు ఎదురైన మా దృష్టికి తీసుకురావలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ. వాతావరణ శాఖ సూచన ల మేరకు అప్రమత్తంగా ఉండాలని,మొంథా తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా, ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని , ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్లు, డ్రైనేజ్ ,మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైనా , వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించ వల్సిందిగా మనవి అని తెలియచేసిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసా రు.కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండలని కాలనీ వాసులకు జిహెచ్ఎంసి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని,అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టా లని , జిహెచ్ఎంసి అధికారులు ,హైడ్రా సిబ్బంది, మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని , అధికారులందరు క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని , ప్రజలు అభద్రత కు లోను కాకుండా ధైర్యంగా ఉండాలని, వర్షాలు పడుతున్న సమయంలో ఇంటి నుండి బయటకి రాకుండా ఉండలని తప్పని పరిస్థితుల్లో బయటకి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా అధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుం డా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని,అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ,ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలియ చేసారు,అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. నిత్యం అందుబాటులో ఉంటా నని ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని ,మా కార్యాలయం దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిసా _నని, అదేవిధంగా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసారు .

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY


# "నీరు ప్రగతి"పై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం...

**తెల్లాపూర్ పురపాలక సంఘం పరిధిలో రూ.6.80 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలో శంకుస్థాపన**

**ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులు లబ్ధిదారులు పూర్తిస్థాయిలో స్వాధీనియోగం చేసుకోవాలి**

**అధికారులు అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి**

**పెండింగ్లో ఉన్న పనులు గడువులోగా పూర్తి చేయాలి**

**పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొని రావాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రెవెన్యూ, మండల అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాల యంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని,

త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు.పటాన్‌చెరు సాకి చెరువు,రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని, ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామా లు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్.ఈ.రఘువీర్ ను ఆదేశించారు.పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందిం చేలా ప్రణాళికలు రూపొందించాలని సూచిం చారు.మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు.వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థా యిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కు తెలిపారు .డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మ త్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లా రు.సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు,డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధుల తో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు .పటాన్‌చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ,గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం,కానుకుంట,కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డి గూడెం, నల్లవల్లి,రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి,తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు,కార్యదర్శులతో చర్చించారు.గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ప్రభుత్వం అందించే నిధులతోపాటు(సిఎస్ఆర్) నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు.గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని,ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు,ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు,తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6.80 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన వార్డు కార్యాలయాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పను లు చేపడుతున్నామని తెలిపారు.అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించవద్దని,నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అమీన్‌పూర్ మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానందం ,పటాన్ చెరు ఎమ్మార్వో రంగారావు,పటాన్‌చెరు ఎంపీడీవో యాదగిరి,గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి ,తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ.ఈ. విజయ లక్ష్మి,డీ.ఈ.లు. హరీష్, శ్రీనివాస్,ఏఈ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శులు రాజేంద్ర పాటిల్,రవి, పాల్గొన్నారు.

# కొణిజర్ల మండలంలో పగిడేరు వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచిం చారు. బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శి ంచారు.కొనిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను ఎన్డిఆర్ఎఫ్ బృందలను అప్రమత్తం చేశారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకా శాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న వాణి,ముత్తారం.

**కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిక.**



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజక వర్గం పరిధిలోని మణికొండ మున్సిపల్ పరిధి పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు సముద్రాల వాణి,గ్రామ మాజీ సర్పంచ్, అభ్యుదయ భావాలుగల సామాజిక సేవా పరుడు ముత్తారం సముద్రాల, రమేశ్ తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరి పాలన దక్షతకు ఆకర్షితులై కే.టీ.ఆర్ ని ఆదర్శంగా తీసుకొని పట్లొల్ల కార్తీక్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ భారత రాష్ట సమితి పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగినదనీ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేసినారు.వీరు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పార్టీలో చేరారు. పార్టీ కండువా వేసి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అనంతరం వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ మణికొం డలో బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. రాజేందర్ నగర్ భారత రాష్ట్ర సమితి పార్టీకి అడ్డాగా మారబోతుందని అనడానికి ఇది సంకేతం అని వారు స్పష్టం చేశారు.

# అమరుల త్యాగం వెలకట్టలేనిది

**జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** పోలీస్ అమరవీరుల త్యాగం వెళకట్టలేనివని,వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీ ఎస్ పేర్కొన్నారు.అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో నక్సల్స్ కాల్పుల్లో వీర మరణం పొందారు వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అండగా ఉంటారని ఎస్పీ తెలిపారు. పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను బుధువారం హైదరాబాద్ చిక్కడపల్లి లో నివసిస్తున్న అమరుడైన రాజారెడ్డి కుటుంబ సభ్యులను నారాయణపేట జిల్లా నుండి ప్రత్యేకంగా కానిస్టేబుల్ ను పంపడం జరిగింది.వారు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా రక్షణలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న పోలీసుల కృషి అభినందనీయమైనది. దేశవ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. వారి త్యాగాల నుండి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత సమీపంగా ఉండి, సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి, అమరుడైన రాజారెడ్డి భార్య భాగ్యమ్మ, కుమారుడు అమర్నాథ్ రెడ్డి ఉన్నారు.

# మొంథా తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. ప్రజలు సాధ్యమైనంత వరకు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం ఆయన సూచించారు.. మత్స్యకారులు చేపల వేటకు పశువులను ఏరులలోకి చెరువులోకి తీసుకు వెళ్ళొద్దన్నారు.ప్రజలు అవసరమయితే తప్ప ప్రయాణాలు చేయాలని రాత్రి వేళల్లో వర్ష ప్రభావంతో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం రైతుల ఆగమాగం



**మహదేవపూర్ అక్షిత న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో కురుస్తున్న వర్షానికి వరి,పత్తి పంటలు దెబ్బతిన్నాయి. ఆరుగాలం శ్రమించి తీరా చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం తూఫాన్ రూపంలో రైతులను ఆగం చేసింది. చేతికొచ్చిన వరి పంట పలుచోట్ల నేల వాలడంతో రైతులు దిగులు చెందుతున్నారు. వర్షం కారణంగా పత్తి పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రకృతి వైపరీత్యంతో కోత సమయానికి వర్షం కురిసి పత్తి కాయలు తడిసి, రంగు మారి, దిగుబడి తగ్గి, పత్తి నాణ్యతను దెబ్బతీసి,పంట మొత్తం నాశనం అయ్యే ప్రమాదం ఉందని దిగులు చెందుతు న్నారు.అంతేకాకుండా తీవ్ర నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పెట్టుబడులు పెట్టిన తుఫాన్ కారణంగా పంటలు నష్ట పోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# మృతుడి కుటుంబానికి కవిత పరామర్శ



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** అమెరికా పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన ఎండీ నిజాముద్దీన్ కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన 29 ఏళ్ల నిజాముద్దీన్ సెప్టెంబర్ నెలలో కాలిఫోర్నియా లో పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. బుధవారం మహబూబ్ నగర్ లో నిజాముద్దీన్ తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులను కవిత పరామర్శించి ఓదార్చారు.

# నాట్కో కార్మికుల సమస్యలకు పరిష్కారం

**నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి :** నాగార్జున సాగర్ లోని నాట్కో ఫార్మా కంపెనీలో గత రెండు నెలలుగా క్యాజువల్ లేబర్ గా పని చేస్తున్న కార్మికుల పలు విధాలుగా నిరసన వ్యక్తం చేస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం నాడు సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఫార్మా కంపెనీ యాజమాన్యం లక్ష్మీనారాయణ, వీరనారాయణ, రంజిత్, నారాయణలతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను సామరస్య వాతావరణంలో పరిష్కరించినట్లుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ లోని నాట్కో ఫార్మా యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డిలు మాట్లాడుతూ నాగార్జునసాగర్ కు చెందిన నాట్కో క్యాజువల్ కార్మికులు రెండు నెలలుగా తమ డిమాం డ్ల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు మూడు సార్లు నాట్కో ఫార్మా కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి చివరగా






బుధవారం నాడు నాట్కో ఫార్మా యాజమాన్యంతో శాంతియుత వాతావరణంలో సామరస్యంగా క్యాజువల్ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ఒప్పందం కుదిరింది అన్నారు. పర్మినెంట్ ఉద్యోగులతో పాటు క్యాజువల్ కార్మికులకు కూడా సెలవులు, బీమా, బోనస్, ఎడ్యుకేషనల్ అలవెన్స్, ఈ ఎస్ ఐ సౌకర్యాన్ని కోల్పోతున్న కార్మికులకు మెడికల్ క్లైమ్ వర్తింపు అయ్యే విధంగా బెనిఫిట్స్ ల తో పాటు సమ్మెలో పాల్గొన్న రెండు నెలల వేతనాలు కూడా చెల్లించి విధంగా యాజమాన్యం ఒప్పుకుందన్నారు. దీనితోపాటు ఫార్మా కంపెనీలలో అవసరం ఉన్న యూనిట్లలో భవిష్యత్తులో క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేసే అవకాశం కూడా ఉందన్నారు. వీరితోపాటు సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్, నాట్కో ఫార్మా క్యాజువల్ కార్మిక నాయకులు జటావత్ అనిల్, పి అంజి, కత్తి శీను, రంగా తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కొండ అశోక్ ఎన్నిక




**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిన్న జరగగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొండ అశోక్ ను జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పాండాల మైసయ్య , మచ్చ భాస్కర్ , రాంపల్లి సోములు , మట్ట బాలరాజు, రంగ కొండల్ , గడ్డమీది సోములు లను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేశారని కొండా అశోక్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కొండ అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నారని చెట్లను ఎక్కేటప్పుడు ప్రమాదం జరిగి అనేక కుటుంబాలు తమ ఇంటి పెద్దదిక్కునే కోల్పోతున్నారని దీనితో ఆ కుటుంబమే ఆగమైపోతుందిన ఆవేదన వెలిబుచ్చారు. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారని ప్రభుత్వము వీరికి ఇస్తామన్న ఎక్సిగ్రేషి యా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెట్టడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు అందరికీ అందించాలని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్సిగ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తులకు నిధులు కేటాయించి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, నందనం గ్రామంలో నిర్మించిన నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని, గ్రామాలలో ప్రభుత్వ భూములలో తాటి, ఈత చెట్లను నాటి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం రానున్న కాలంలో సంఘము ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కెమికల్ ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షిత న్యూస్:** జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో ఫార్మా కంపెనీల ద్వారా వచ్చే వ్యర్థాలను చెరువులలో కుంటలలో మూసీలో పోయడం ద్వారా పోచంపల్లి, చౌటుప్పల్, బొమ్మల రామారం, బీబీనగర్ మండలాలలో నివసిస్తున్న ప్రజలు అలాగే వ్యవసాయం చేసే రైతులు అనారోగ్యాలకు గురై అవస్థలు పడుతున్నారు, ఫ్యాక్టరీ కెమికల్ వల్ల నీరు గాలి కలుషితం అవడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు,ఆయా మండల గ్రామాలలో నివసించే ప్రజలు నూటికి 90 శాతం కలుషితమైన నీరు తాగలేక వ్యవసాయం చేయలేక హైదరాబాదుకు వలస పోయి చిన్నచిన్న కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు,ఇదేమిటని ప్రశ్నించిన వాళ్లని పోలీసుల బందోబస్తుతో ఫ్యాక్టరీలను నడిపిస్తున్న తీరు బాధాకరం, 70 ఏళ్లు పైబడిన వారు తప్ప యువత కనిపించకపోవడం గమనార్హం,ఇంకా చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే ఆ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి మనుషులు పశుపక్షాదులు ఈ వాటర్ పొల్యూషన్ ద్వారా ఇంత దుర్బలమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ...అక్కడ స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేలు అధికారులు పేద ప్రజలకు అండగా ఉండకపోగా ఈ కంపెనీల వారికి బాసరగా నిలుస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటమా డుతున్నారు, వారికి తగిన న్యాయం చేయలేకపోతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు,ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ కంపెనీల పైన తగిన చర్యలు తీసుకొని ఆ కంపెనీని ఇక్కడ నుండి తీసివేస్తే బాగుంటుంది,పేద ప్రజల జీవితాల్లో చెలగాటం ఆడొద్దు అని..జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ ఎల్లంల శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు...